# 13. (50)

దా.కీ 108: 1-5

పల్లవి:దేవా నా హృదయము - నీ యందు స్థిరమాయెన్
నే పాడుచు స్తుతింతున్ - నా యాత్మ గానము చేయున్

1. స్వరమండలమా సితారా - మేల్కొనుడి మీరు కూడా
వేకువనే నే లేచెదను - స్తుతిగానము చేసెదను ॥దేవా॥

2. దేవా నీ జనముల మధ్య - కృతజ్ఞతా స్తుతులను
చెల్లించి ప్రజలలోన - స్తుతిగానము చేసెదను ॥దేవా॥

3. ఆకాశమున కంటె నీ - కృప మహోన్నతమైనది
నీదు సత్యము మేఘములకంటె - అత్యున్నతమైనది ॥దేవా॥

4. దేవా నీ వాకాశముకంటె - మహోన్నతుడవు కమ్ము
నీదు మహిమ సర్వభూమి - మీద వ్యాపించును గాక ॥దేవా॥